# సహాయం

వి. వెంకటేశ్వర్లు

స్కూల్‌కి పంపేందుకు కొడుకుని తయారు చేస్తోంది ప్రమీల. ఎడంచేత్తో వాడి బుగ్గలు తల కదిల్చేందుకు వీల్లేకుండా పట్టుకుని తల దువ్వుతూ పిలిచింది.

"వివేక్."

"ఏంటమ్మా?" బుగ్గలు అమ్మ చేతిలో ఉంటం చేత కష్టంమీద అడిగాడు.

"నువ్వా మోహన్ వాళ్ళతో తిరక్కు బాబూ. వాళ్ళుట్టి రౌడీ వెధవలు." మోహన్ వివేక్ స్కూల్లోనే కొంచెంపై క్లాసు చదువుతున్నాడు. వాడి దూకుడు స్వభావం ప్రమీలకి నచ్చలేదు.

"రౌడీల్తో తిరక్కూడదామ్మా?" అమాయకంగా అడిగాడు వివేక్ వెనక్కి తిరిగి.

"తిరక్కూడదు బాబూ! తిరిగితే నువ్వూ చెడిపోతావు. మంచి మార్కులు రావు. క్లాసులో వెనకబడిపోతావు" అంది ప్రమీల.

"మరైతే డాడీ అలా ఎందుకన్నారు మమ్మీ?" అడిగాడు వివేక్.

"ఏమని?" మోకాళ్ళమీద కూచున్నదల్లా నేలమీదికి జారుతూ అడిగింది ప్రమీల. ప్రక్కనే పేపరు చదువుతూన్న భర్తవైపు తల తిప్పుతూ...

సుధాకర్ కూడా పేపర్ కిందికి దించేసి కొడుకువైపు చూశాడు. వివేక్ తండ్రివైపు తిరిగి అడిగాడు. "ఏం డాడీ, నిన్న సుషమా వాళ్ళ డాడీతో మీరన్లేదూ, 'మనకే గనక రౌడీల స్నేహమో, సహాయమో ఉండి ఉంటే మనకీ కష్టం వచ్చేది కాదనీ?"

సుధాకర్ ఏం మాట్లాడ లేదు. భార్యకళ్ళలోకి చూశాడు. ప్రమీలకి ఏమనాలో చప్పున తోచలేదు.

తల్లీ తండ్రీ మౌనంగా ఉండిపోయేసరికి వివేక్‌కి అనుమానం వచ్చింది, తనేదో తప్పు మాట్లాడానని.

'కానీ అమ్మా, నేను పెద్దయ్యాక పెద్ద పోలీసాఫీసరవుతాను." అన్నాడు వాడు.

ప్రమీల మొహంలో నవ్వు వెలిగింది.

"గుడ్‌బాయ్" అంటూ వాడి బుగ్గమీద ముద్దు పెట్టుకుంది.


"టాటా మమ్మీ టాటా డాడీ." వివేక్ వాకిట్లోకి పరుగెత్తాడు స్కూల్ వాన్ రావడంతో.

వివేక్ స్కూల్‌కి వెళ్ళాక ప్రమీల వంటింట్లోకి వెళ్ళి పనులన్నీ ముగించుకుని వచ్చేసరికి సుధాకర్ స్నానం చేసి డ్రెస్ చేసుకుంటున్నాడు.

"నిజమా వివేక్ చెప్పింది? మీరు రమేష్‌గారితో అలా అన్నారా?" అడిగింది ప్రమీల.

"అవును. నిన్న ఫ్యాక్టరీలో జరిగింది చూశాక నాకలా అనిపించింది." అన్నాడు సుధాకర్. అతని మొహంలో ఏదో బాధ తొణికిసలాడింది.

"ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగింది భర్తలో కలిగిన ఈ ఆకస్మిక మార్పుకి విస్తుపోతూ.



"మా సెక్షన్‌లో వో స్పేర్ పార్ట్ పోయింది.
ని ఖరీదు పదివేల రూపాయలు. మా అందరికీ తెలుసు.
ది నారాయణ పనే అనీ. కానీ, సెక్యూరిటీ స్టాఫ్‌కి
ీలేదు ఎవరు తీశారో. నిజానికది తెలీకపోవడం కాదు,
రాయణ వెనకాలున్న అండదండలకి భయపడి
ళ్ళతన్ని దోషిగా నిలబెట్టలేకపోయారు. మాకూ అదే
యం. అతని వెనకాలున్న రాజకీయ గూండాల్ని ఎదుర్కొనే
ర్యం మాలో ఎవరికీ లేదు." చెప్తున్నాడు సుధాకర్.

"అయితే?" అడిగింది ప్రమీల.

"అయితే ఏముంది? దొంగ దొరకలేదు కనుక
ఖున వస్తువు ఖరీదు మా సెక్షన్‌లో పనిచేసే పదిమందీ
రాయణతో సహా తలా ఓ వెయ్యిరూపాయిల చొప్పున
క్కోవాల్సి వచ్చింది. మా తొమ్మిది మందికి తలో
య్య నష్టం. నారాయణకి తొమ్మిదివేలు లాభం."



## శివసేనాధిపతి కార్టూనిజం

హిందూ ఛాందసవాదిగా, జాతీయ వాదిగా ఒక్కోసారి హిందూ పునరుద్ధరణ వాదిగా బాల్‌థాకరేకి భారత రాజకీయాల్లో ప్రముఖ స్థానముంది. రాజకీయ నాయకుడిగా పేరొందిన బాల్‌థాకరేకి జర్నలిజంలోనూ, కార్టూన్స్ గీయడంలోనూ మంచి ప్రవేశముంది. అతని 'మార్మిక' పత్రిక అతని కృషికి నిదర్శనం. అతనుగీసిన కొన్ని కార్టూన్‌లు వివాదాన్ని కూడా రేపాయి.

-రంజన్.




ఒక క్షణం ఆగి మళ్ళీ చెప్పాడు సుధాకర్.

"అందుకనే నిన్న రమేష్‌తో నేనా మాటలంది. మా వెన్నకాల్ల కూడా ఎవరన్నా గుండాలో, రౌడీలో ఉండిఉంటే నారాయణని ఎదిరించగలిగే వాళ్ళం. 'అతనే దొంగ' అని ధైర్యంగా అనగలిగే వాళ్ళం నష్టపోయే వాళ్ళం కాదు. రౌడీల సహాయం సరైనదని కాదు కానీ..." అని ఆగిపోయాడు.

ప్రమీలకి ప్రపంచం హఠాత్తుగా చాలా పె-ద్దదీ, ప్రమాదకరమైనదీ అయినట్లుగా కనిపిం చింది. దిగులుగా చూస్తూ మౌనంగా ఉండిపోయింది.

కొంచెంసేపాగి అడిగింది.

"మా బాబాయ్ సబిన్స్‌పెక్టర్‌గా ఈ ఊళ్ళోనే ఉన్నాడు కదా, అయన్ని కలవకపోయారా?"

"కలిశాం. కానీ పోలీసులకి గూండాలకిలా కాకుండా, కొన్ని పరిధులుంటాయట. వాట్నిదాటి వాళ్ళేం చెయ్యలేరన్నారాయన" నవ్వాడు సుధాకర్ విరక్తిగా.

చిన్నగా నిట్టూర్చి అడిగింది ప్రమీల. "నారాయణ వెనకాల ఉన్న రాజకీయ గూండాలంటే మనవాడితో ఆటలకొచ్చే మోహన్‌వాళ్ళ నాన్నలాటి వాళ్ళేగా?"

"లాటి వాళ్ళే ఏమిటి? ఆయనే వాళ్ళందర్లోకీ ముఖ్యుడు" చెప్పాడు సుధాకర్.

'తండ్రికి తగ్గ కొడుకే' అనుకుంది ప్రమీల మోహన్ గుర్తొచ్చి.

ఆ సాయంత్రం స్కూల్‌నించి ఇంటికి తిరిగొచ్చిన వివేక్ అవతారం చూసి విస్తుపోయింది ప్రమీల.

వాడి జుట్టంతా రేగిపోయింది. ఉదయం వేసుకెళ్ళిన తెల్లటి యూనిఫాం మట్టిరంగులోకి మారి పోయింది.

"ఏమైందిరా కన్నా?" అడిగింది ప్రమీల ఆందోళనగా. సమాధానంగా ఏడవసాగాడు వాడు.

"నేను చెప్తానాంటీ." అన్నాడు అప్పటిదాకా తలుపు చాటున దాక్కుని నెమ్మదిగా లోపలికొస్తున్న మోహన్.

ఆ ఆంటికీ తనంటే ఇష్టం లేదని తెలుసు వాడికి.

వాడి వళ్ళంతా కూడా దుమ్ముకొట్టుకు పోయింది.

"వివేక్ క్లాసులో నరేషని ఒకడున్నాడాంటీ. వాడు వీడి దగ్గరలంచ్ బాక్సలాక్కుని దగ్గర పెట్టుకున్నాడు. ఇవ్వమని వీడెళ్ళిగట్టిగా అడిగేసరికి ఒక్కతోపు తోశాడు. వీడు నేలమీద పడిలేచి ఏడుస్తూ జరిగిదంతా క్లాస్ లీడర్‌తో చెప్పుకున్నాడు."

చెప్తోన్న మోహన్‌ని మధ్యలో ఆపి అడిగింది ప్రమీల.

"ఏవన్నాడు వీళ్ళక్లాసు లీడరు?"

"వీళ్ళ క్లాసు లీడరొట్టి పిరిగొడ్డాంటి, నువ్వింకోటి కొనుక్కోరా వాడితో మనకెందుకు' అన్నాడట."

"తర్వాత?" అడిగింది ప్రమీల.

"తర్వాత నా దగ్గరి కొచ్చాడు ఏడుస్తూ. నేను నరేష్ గాణ్ణి నాలుగు తన్ని వీడి లంచ్‌బాక్స్ వీడికి తెచ్చిచ్చాను. ఇంక నరేష్‌గాడే కాదు స్కూల్లో ఎవడూ వీడి జోలికిగానీ, వీడి లంచ్ బాక్స్ దగ్గరికి గానీ రార్లే" అన్నాడు మోహన్ ఏడుస్తూన్న వివేక్ భుజంమీద అనునయంగా చెయ్యివేస్తూ.

ప్రమీల క్షణంసేపు ఊరుకుంది.

తర్వాత అన్నది -

"ఇద్దరూ కాళ్ళూ, చేతులూ కడుక్కురండి. జంతికలు పెడతాను తిందురుగానీ."

★

వి. వెంకటేశ్వర్లు
హెచ్.నం. 4-49-15 (8-81)
అంబేద్కర్ నగర్,
చింతల్, హైదరాబాదు - 500 854